# బీఆర్ఎస్ వస్తేనే సంక్షేమాభివృద్ధి

■ గ్రామాల్లో గులాబీ ముమ్మర ప్రచారం ■ మర్రి జనార్దన్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలి



బిజినేపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లి, నవంబర్ 17 : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తెలంగాణలో మళ్లీ కష్టాలు మొదలవుతాయని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేశారన్నారు. కాబట్టి మూడో సారి కారు గుర్తుకు ఓటు వేసి మర్రిజనార్దన్‌రెడ్డిని అధికమెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**తాడూరులో..**

తాడూరు, నవంబర్ 17 : ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని మండలంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యార రమేశ్, బీఆర్ఎస్ నాయకులు పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని అన్నివార్డుల్లో ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి పనులను వివరించారు. అదేవిధంగా మేడిపూర్, సిర్సవాడ గ్రామాల్లో విండో ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు.

**తెలకపల్లిలో..**

తెలకపల్లి, నవంబర్ 17 : మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుంది. నిత్యం అన్ని గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి జరిగిన అభివృద్ధిని వివరిస్తున్నారు. అంతేకాకుండా ఎన్నికల మెనిపెస్టోకు సంబంధించిన కరపత్రాలను అందజేస్తున్నారు.



తాడూరులో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు



తెలకపల్లిలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలి

●ఎన్నికల సాధారణ పరిశీలకులు మిథిలేష్ మిశ్రా

నాగర్‌కర్నూల్, నవంబర్ 17 : నాగర్‌కర్నూల్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను శుక్రవారం నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకుడు మిథిలేశ్‌మిశ్రా పరిశీలించారు. పోస్టల్‌బ్యాలెట్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. నియోజకవర్గంలో 12డి ద్వా రా వచ్చిన 37 దరఖాస్తులకు ఇంటివద్ద నుంచి ఓటింగ్ ప్రక్రియను ఎలా కొనసాగిస్తారని అడిగి తెలుసుకున్నారు. అందుకు ఆయన రిటర్నింగ్ అధికారికి సూచనలు సలహాలు అందజేశారు. అదేవిధంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలన్నారు. ఆయన వెంట రిటర్నింగ్ అధికారి వెంకటరెడ్డి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314453

**LAND FOR SALE**

★ Clear Title Dry Agricultural Land Two Acres for Sale: Pothepally Village, Veldanda Mandal, Kalwakurthy Division, Nagarkurnool District. Single Payment Transaction. No Brokers, Serious Buyers with available funds may send their offer on Whatsapp. Documents will be shown to short-listed Buyer. Contact: 8712202596.
NT-95601

**KIDNY STONES**

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

**స్టాక్ పాయింట్‌ను సందర్శించిన ఎన్నికల పరిశీలకుడు**

తిమ్మాజిపేట, నవంబర్ 17 : మండల కేంద్రంలోని టీఎస్‌బీసీఎల్ స్టాక్ పాయింట్‌ను జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు బే రారాం చౌదరి శుక్ర వారం సందర్శించారు. ఈ సం దర్భంగా స్టాక్ పాయి ంట్‌లో క్రయ విక్రయాలను పరిశీలించారు. గత నవంబర్‌తో పోలిస్తే ఈ సారి 12 శాతం కంటే విక్రయాలను అ ధికంగా జర గరాదన్నారు. మ ద్యం రవాణా టీపీల ద్వారానే జరగాలని, స్టాక్ పాయింట్ నుంచి దుకాణానికి నిర్ణిష్ఠ సమయంలో చేరాలన్నారు. ఆయన వెంట ఏఈఎస్ సుధాకర్,స్టాక్ పాయింట్ డీఏం లచ్చయ్య,ఎక్సైజ్ సీఐ ఏడుకోండలు,ఎస్ఐ అనుదీప్ తదితరులు ఉన్నారు,

**Form C-1**

**(For Candidate publishing in Newspapers, TV.)**

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (Public Interest Foundation & Drs. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Harshavardhan Reddy Beeram S/o Beeram Laxma Reddy, H.No. 2-15-11/a1, Beside Govt. Hospital, Kollapur, Nagarkurnool District 509102.**

Name of political party : **Bharat Rashtra Samithi (BRS)**

Name of Election : **Legislative Assembly Elections (MLA)**

*Name of Constituency : **(85) Kollapur**

**I, Harshavardhan Reddy Beeram,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| SI No. | Pending criminal cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence (s) & punishment imposed |
| 1) | IV Additional Chief Metropolitan Magistrate Court, at Hyderabad | CC No 1351/2019 Pending | Section 127- A RP Act 1951. Allegation of Violation of Model code of Conduct. | NIL | NIL |
| 2) | XIII$^{th}$ Addl. Metropolitan Magistrate, Cybarabad, Rajendranagar, Hyderabad. | FIR No 997/2023, The Police has not filed charge sheet and Case No. Not Allotted. Pending | Section 447, 427 R/w 34 IPC. Allegation of Trespass and Mischief causing damage in furtherance with common intention. | NIL | NIL |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Note:- (i)** Details should be given separately for each case in separate rows.
(ii) The matter in newspapers should be in font size of at least 12.

*Sd/-* **HARSHAVARDHAN REDDY BEERAM** M.L.A.
(85 - KOLLAPUR CONSTITUENCY)